# అడ్డదారి

**శ్రీ "కండిల"**

జనతా ఎక్స్‌ప్రెస్ పిఠాపురం స్టేషన్ వదలిపెట్టేసరికి తెల్లవారుజామున అయిదుగంటలయ్యింది. తెల్లగా వెలుగు రావడానికి ఇంకా ఒకగంట పడుతుంది. రైలునుండి అందరికంటె ఆలస్యంగా దిగినవారు అవతారంగారే. నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ పిఠాపురం చేరువన కుమారపురంవైపు సాగుతున్నారు. కుమారపురానికి రోడ్డునబడి వెళ్లాలంటే రెండు మైళ్లు నడవాలి. అడ్డత్రోవవుందికూడా; అవతారంగారికి ఆ దారి సుపరిచితమైనదే. రెండుతోపులు దాటి మళ్లగట్లు పట్టుకొంటే అరగంటసేపటికి ఇల్లు చేరుకుంటారు. ఆ తోపులలోను ఒకటి తెల్లజామితోట. రెండవదానిలో సగపాళంలో ఏపుగా పెంచబడ్డ మామిళ్లు, నారింజలు, సపోటాలు ఉంటాయి. మామిళ్లు పూతమీద వున్నాయి. సపోటాలు పరువుతగిలాయి — ఎటొచ్చీ నారింజలే పుష్కలంగా ఫలించి ఆ శీతగాలికి చక్కని ఫలాల్ని అక్కడక్కడ రాల్చి భూదేవి ఉపరితలానికి శోభ కూర్చుతున్నాయి

అవతారంగారు తోటలో అడుగుపెట్టేసరికి ఇంకా చీకటి వుంది. ఆ చీకటిలో క్రిందబడిన నారింజపండ్లు స్పష్టంగా కనబడుతున్నాయి. తోటను గందరగోళం చేస్తూ కొన్ని కోతులు అటూ ఇటూ చెట్టుమీదికి గంతులు వేస్తూ కిచకిచలాడుతున్నాయి. ఎన్నడూ లేనిది అవతారంగారు అక్కడ కొంచెం దురాశకు అతిగా లొంగిపోయారు. ఒకటి రెండుపండ్లు తీసుకొని చేతిసంచిలో వేసుకొందామనిపించింది. చుట్టూ కలయజూచి ఎవ్వరూ లేరు గదా అని తనకు తానే గుణించుకొని రెండుపళ్లు పైకితీశారు. చిక్కని రంగుతో చిటచిటలాడుతూ ఆ నారింజలు ఆయన్ని ముగ్ధపరుస్తూ లోలోపల ఆశను కొంకొంచెం లోతుగా పెరగిల్చాయి. అనేకలాగు అనిపించి ఒక పండును ఒలవడం ప్రారంభించారు. గోటితో చీల్చీ చీల్చగానే మెత్తగా దాని తోలు విడిపోతోంది. ఇంతలోనే కొంత మనుష్యులు వచ్చి అలికిడయ్యింది. అప్పటివరకు ఆ ధ్యాసలో లేని అవతారంగారు తలఎత్తి అటు చూశారు. ఇద్దరు వ్యక్తులు ఆయనవైపే తీక్షణంగా ఆయన్ని ఒక దొంగను చూస్తున్నట్లు పరికాయిస్తూ రావడం పసిగట్టారు. తక్షణం ఆయనకో ఊహ తట్టింది. ఏమీ ఎరగనివానిలాగే ఆ రెండు నారింజపండ్లు క్రిందికి జారవిడిచారు.

"అగలాగ! ఎవరు నువ్వు? తెల్లవారిందా దొంగతనానికి?" అంటూ అవతారంగార్ని ఎదురొకున్న ఇద్దరిలో ఒకాయన ఉరిమిపట్టు గర్జించాడు. ఆయన ప్రక్కనే వున్న వేరొకడు — బహుశా ఆయన తాబేదారు కావచ్చు— శాంతంగా ఆయనకు మద్దతు ఇచ్చాడు. అవతారంగారు అదొకవిధమైన తత్త్వాలోచితయుక్తి ప్రయోగించారు. కాని ఆ పాచిక పారుతుందా పారదా అని నిశితంగా ఆయన బోధనాపటిమ ముందుకు వెళ్లలేకపోయింది.

"అరేర్రెటండీ అలాగంటున్నారు? నేనేమీ దొంగతనం చేయలేదు — మా వూరికి ఈ తోపుమీదుగానైతే రెండుపుంజీల అడుగులు కలిసివస్తాయని ఈ దారిన వస్తున్నాను" అంటున్న అవతారంగారిని ఎర్రగా చూశాడు యజమాని. ఇంతలోనే ఆయన ఉద్యోగాడు — క్షణం క్రితమే — విరగబూచిన అంటుమామిడి గున్న క్రింద అవతారంగారిచే చల్లగా జారవిడవబడ్డ రెండు నారింజల్నీ ముందుకు పట్టుకొచ్చి "అబద్ధా లెందుకు బాబూ? తమరిప్పుడే కాదూ ఈటిన్ని చల్లగా ఒదిలేసినారు? చూడండి—ఒదానికి తొక్క గూడా దీసినారు—కొంత బొంచెద్దామని గాబోలు" అన్నాడు పళ్లు ఇకిలిస్తూ.

"ఏమో, అది నాకు తెలియదు. నేనేమీ ఎరగను" వ్యర్థంగానే దబాయించారు అవతారంగారు.

"పురాగా దొరికికూడా బుకాయిస్తావేమయ్యా. పెద్దమనిషివి. ఎక్కడైనా జీడిపిందెలు తొడిగిన మామిళ్ళు నారింజల్ని రాల్తాయా? అందులోనూ పళ్లను ఒలిచిపడేస్తాయేమిటి?" తన ప్రజ్ఞకు పని పెట్టాడు ఆసామీ.

పాపం అవతారంగారు మళ్ళీ క్రిందపడికూడా పైపందెం నాదే అనే పద్ధతులతో ఇంకా బిరాయించి "అయితే తోటమీదిగదా అని మీమాట చెల్లాలన్నమాట. అవతల కోతులు అంతా హంగామా చేస్తున్నాయి. తెల్లవారుజామున రెండుపళ్ళు కోసుకొచ్చి పడవెయ్యడం ఇక్కడ వాటికి ఏమైనా ఘనకార్యమా?" అన్నారు.

"ఔనౌను. మనుష్యులుకూడా కోతులే. కోతులు క్రమక్రమంగా మనుష్యులయ్యాయంటూ మనుష్యులు క్రమక్రమంగా కోతులౌతున్నారు. ఎందుకండీ అంత కత్తెర్నాలం! మీ కుడిచేయి ఇటు చూపండి. మీ గుట్టు నదే బట్టబయలు చేస్తుంది." అంటూ ఆసామీ, అవతారంగారి చేతిని చివాలున లాక్కొని తన ముక్కు దగ్గర పెట్టుకొన్నాడు. గుమ్మని నారింజకాయ వాసన ఆయన ముక్కుపుటాలకి సోకింది. అవతారంగారి బొటనవ్రేలిమీద దనుగు చారికలు ఇంకా ఆరనే లేదు. ఆయన మొగం వెలవెలబోయింది. కత్తిపోటుకు నెత్తురుచుక్క లేదు నుదుటిపై. నోటిమాట పెకలడం లేదు. మౌనంగా తల వాల్చేశారు.

"లేచివరయేల మంచిదిగాదు బాబూ. పాసిక పారవేసా. పెద్దపెద్ద మారాజులే సిన్నకి సితక్క కక్కుర్తి పడతవుంటే మానాటోళ్ళ కొచ్చిందా? ఇయన్నీ యెరక్క మా యజమాని మన్యుల్ని దుమ్ముగులుపుతూంటాడు." హేళనగా మళ్ళీ సకిలిస్తూ వెక్కిరించాడు అవతారంగారి అవస్థను తాబేదారు.

"చాలు పదండి ఈపాటికి. జాగ్రత్తగా మసులుకుని ఇల్లు చేరుకోండి." అని ఆ యజమాని, ఉదారుడు తోటలో అనుమకారం

వైపు మళ్ళిపోయారు. అవతారం గారికి తను ఎగుటనంతా శూన్యముగా వున్నట్లు, కళ్ళు చీకట్లు గమ్మినట్లు ఏమీతోచక బరువుగా అడుగులు ముందుకుపడ్డాయి.

## 2

తెల్లగా తెల్లవారింది. సూర్యోదయానికి ఇంకా ఒక అర్ధ గంటకు పైగా వ్యవధి వుంటుంది. అవతారంగారు ఇంకా ఆ నారింజ తోటను పూర్తిగా అధిగమించి బయటపడలేదు. ఆ తోపు ఆయన్ను బయటకు పోవలసినదిగా ఎంత వేగిర పెడుతున్నా ఆకర్షణ నుంచి తప్పించుకోలేక పోతున్నాడు. పదిబారల దూరంలో తోటకు కంచె కన్పడుతోంది. అది దాటితే మళ్ళీ ట్టు తిరుగుతుంది. ఇంక అక్కడకు అంది పుచ్చుకున్నట్లు వుంటుంది కుమారపురం. అయితే ఈ కాసేపటిలోను అవతారంగారికి గొడవ మళ్ళీ ఎక్కువైనట్లుంది. చెట్లక్రింద రాలిపడిన నారింజపండ్లు చితచితలాడుతూ కొట్టవస్తున్నాయి నిజంగా ఒక్క పండునయినా అంటుకోకుండా వుండటం మనిషిశరీరం గాదు. కాని అవతారంగారు మళ్ళీ ఆ పళ్ళను ముట్టుకో తలచిన మాట కాదు.

అయితే అవతారంగారు మనిషి. రక్తమాంసాలు గల మనిషి ఆశాపాశం చేత బాధింపబడ్డ మనిషి అవలు కోరిక తీరే అంత. అది తీరేవరకు నిద్రపోదు. మనసు నిద్ర పోనివ్వదు. ఆత్మలితంగా ఎట్టి శక్తి అయినా తలపెడదానికి మానవ ప్రవృత్తి పూనుకొంటుంది గాని ఇది మోహపాశమని గాని, భ్రాంతి అని గాని వదలిపెట్టదు గదా!

కొలనిలో తామరతూడుకై ఎగబడే ఏనుగు మొసలి ఉంటుందని తెలిసీ కూడా దాన్ని లక్ష్యపెట్టదు.

ఇక్కడ ఇంకొక వైపరీత్యం సంభవించింది. కోరికకు ప్రవృత్తి దైన ప్రతికోణం కూడా జతపడింది. అది కేవలం అనవసరం; కాగా మూర్ఖత్వం అవతారంగారనుకొంటున్నారు "ఈ నాలుగుబారల్లోను ఇంతలోకే ఎవరు వచ్చి చస్తారు? కాకపోయినా మనిషంత మనిషిని పట్టుకొని, దొంగవది, రెండుపండ్లు తీసుకొంటేమాత్రం – దానికింత యాగీనా? ఇప్పుడు ఎవడొస్తాడో మాస్తాగా? సంచినిండా ఎత్తుకొని కంచె దాటేస్తాను. వాళ్ళు ఒక వేళ ఆ మూలనుంచి మా చినా ఇక్కడకు వచ్చేసరికి నేను ఈ తలవాకిట్లో వుంటాను. అప్పుడు ఇంతమ పళ్ళని ఎలా గుజువు చేస్తారు? పొరుగూరివాడు ఇక్కడకొచ్చి తోటకొన్నానుగదా అనీ ఇంత పొగరా?"

మనస్సు ఒక నిశ్చయానికి వచ్చేసరికి పనిని చెయ్యడానికి శరీరం దానంతట అదే ఉరకలు వేస్తుంది. మరి కాసేపటికి అవతారం గారు వంగి చెట్లక్రింద రాలిన చెంబెడేసి నారింజపండ్లు అరపెడను కుపైగా సంచిలో వేసుకొన్నారు. అక్కడితో ఆగాలా? చేతుల లోనే వున్న ఇంకొక చెట్టుక్రింది పళ్ళు ఆయన్ను మరీ బలంగా లాక్కున్నాయి. అవతారంగారు ఇప్పుడు జాగ్రత్తపడినా బాగుండేది కాని ఇది మన భ్రమ. లేకపోతే చోపకందూలం శరవేగంతో కోరికవల్ల ఈద్వాగ్ధ మనం అది త్రోసివేసీ సుడిగుండంలోంచి బయటపడగలమా? మహామహులు సుడితలో పడిపోయారు. మనమూ అవతారంగారూ ఒక లెఖ్ఖా? అంతే. ఆయన రెండవ చెట్టుక్రింది





మీకుటుంబమునకంతటికి ఆరోగ్యమునకు ఆల్విటోన్ ఉపయోగించుము ఉత్సాహము శక్తినిచ్చు ఆల్విటోన్ నందు ఆల్మండ్, బార్లిమాల్టు, మీగడపాలు, కోకో చేర్చబడి విటమిన్లు, కాల్సియం ఎక్కువగాగలదు వేడిగా లేక చల్లగా త్రాగుటకు వీలైనది, చక్కని రుచి, ఉత్సాహమునిచ్చు పానీయము

ALVITONE




ఆరోగ్యమిచ్చే
ఆహార పానీయము

ఆల్విటోన్ లాబొరేటరీస్,
మద్రాసు-16.

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు. స్వతంత్ర ఏజన్సీస్,
గాంధీనగర్, విజయవాడ-2.

శారింజపండు వైపు వంగాలో లేదో అది భూమికి లేచిరాని పండుగా ఆయన చెయ్యి దానికి అందుకోపోయినట్లు, జబ్బ లాక్కుని కూడా పవరింపుకొని వంగినమనిషి లేచి నిలబడి తమాయించుకోడానికి కూడా ఎంతమాత్రమూ అవకాశంలేని చిక్కులో ఇరుక్కుపోయారు. బలిష్ఠమైన ఒక మూర్తి హస్తం, ఉక్కు చెయ్యి అవతారం గారి భుజాన్ని వొడిసి పట్టుకొని భూమిమీదకు అణిచి వేస్తున్నట్లైంది. తలెత్తి చూశారు. గంటసేపైనా దాటనిక్షణం ఆయన చూచిన తోటయజమానిగారి ఉద్దారుని వశంగా అవతారంగారు బందీకృతులై వున్నారు. ఆ క్షణంలో ఆయన జవసత్వాలు అవతారం గారివాటికంటె ఎన్నోరెట్లు హెచ్చు. ఆయన వాడినుంచి తప్పించుకు పోదామని ఆలోచించడమంత మూర్ఖత్వం మరొకటి వుండదు. ఎంచేతనంటే ఆ ప్రయత్నం వృధా. ఒకవేళ ప్రయత్నిద్దామనుకొన్నా ఆ ప్రక్రియ ఇచ్చుల్ని మరింత దగ్గరగా బిగించి రామచిలుక అవస్థను విపరీతంగా ప్రమాదభరితం చేస్తుంది.

ఉద్దారుడు పెద్దపెట్టున అంగలేసుకుంటూ అవతారంగారిని లాక్కొని తోటమధ్యనున్న తాటియాకు పాక ముంగిట్లో ఎత్తయిన మట్టిదిమ్మమీద సింహాసనారూఢుడైన న్యాయాధిపతిలాగ తనాయించి కూర్చున్న యజమాని ముందు హాజరుపెట్టాడు. అవతారంగారు కొద్దిసేపటి క్రితమే కేవలం గౌరవపురస్సరమైన హెచ్చరికతో తనను వదిలిపుచ్చిన యజమానినిచూచి వణుకుతూ తలవంచుకొని నిల్చున్నారు. ఆయన ఇప్పుడు నేరస్తుడు; కాగా ఒక ఘరానాదొంగ; పేరుమోసిన పెద్దమనిషి.

"ఏమండీ మీకు మాటలతో పెట్టిన గడ్డి చాలలేదన్నమాట! లేకపోతే ఇక్కడున్న వాళ్ళంత గుడ్డివాళ్ళు, అవసరానికి లేటే చేతికి దొరికినట్టుకుపోదామనా! మీ ధైర్యానికి మాకు ఆశ్చర్యం కలుగుతోంది. తోటకావలికాస్తున్నవాళ్ళు పొరుగూరి ఆసాములు గదా అని మీ ధీమా కాబోలు! న్యాయము లేది మీకు మాకు ఒకటే. తప్పు అంతే. ఇప్పుడు నిన్నిక్కడ చెట్టుకు రెక్కలు విరిచికట్టి తొక్కలొలిస్తే ఎవరొస్తాడూ కాపాడానికి! ఇప్పుడైనా నేరం చేశానని ఒప్పుకుంటావా? లేక కాళ్ళు చేతులు చచ్చేదాకా వుంచుకొని కూడా బుకాయిస్తావా? ఏమో— ఈ పంచి నాదిగాదు. నేను కల గంటున్నాను. అంటావా?" అని ఉరుముతూ ఉద్దారునికి సంజ్ఞ చేశాడు ఆ పంచిలో నున్నవన్నీ బయటపెయ్యమని. వాడు క్షణంలో పంచి ఖాళీచేశాడు. అక్కడ ప్రోగుపడ్డ వాటిలో ఎనిమిదినారింజ పండ్లు, రెండు చొక్కాలు. రెండుపంచెలు, ఒక 'లాల్ - ఇమ్లీ' కంపెనీవారి పచ్చశాలువా, ఒకపూలు స్వెటరు, రెండుమూడు కాగితాల పంచులు ఉన్నాయి. అవతారంగారి నేరం నప్పుకొబట్టి పరిపోయింది. లేకపోతే ఆ ఉద్రేకంలో యజమాని ఆజ్ఞకు బద్ధుడై ఉద్దారుడు ఆయన వెన్నువిరిచి వుండేవాడు. "ఏడికి తగిన శాస్తి చెయ్యాలి అప్పుడుగాని కోపం చల్లారదు." అని అవతారంగారి శాలువాను, స్వెటరును తీసుకున్నారు ఆయన. నగుటాకే ఉద్దారుడు, యజమాని వాటిని పంచుకొన్నారు. ఇంకెవరైనతలె నన్న ఉద్దారుని భుజమ్మీదనుంచి 'అగ్నిదేవలోహి' శాలువా 'లాల్—ఇమ్లీ' కంపెనీవారిది ఆకుపచ్చరిది—తన యజమానిని మాని జాలిపడి వినాశిస్తున్నట్టుంది. లేక అది ఆ క్షణంనుండి తనకు ప్రాప్తించిన బానిసత్వానికే దుఃఖించిందేమో!

అవతారంగారు తోపు కంచె దాటేసరికి సూర్యోదయమయ్యింది. వంచితులయ్యి ఉత్తరుండా ఆ బాలభానుని ముఖారవిందం చూడలేక సిగ్గుపడుతున్నట్టు, అప్పటివరకు తనకేమీ జరుగనట్లే స్థిరచిత్తంతో గ్రామంలో ప్రవేశించి తనయిలువుఖం చూడడానికి విశ్వప్రయత్నం చేస్తున్నట్లు అవతారంగారు కుమారపురం ప్రవేశించారు.

## 3

ఈ దుర్ఘటన జరిగిన తర్వాత నాలుగుసంవత్సరాలు కాలవాహినిలో కలిసిపోయాయి. కాలం తనతోబాటు ప్రపంచంలో ఎన్నోమార్పులు తీసుకువచ్చింది. కొందరు గొప్పవారు పేదవారయ్యారు. మరికొందరు చిన్నవాళ్ళు లేమినుంచి కలిమికి ఆశ్చర్యం కలిగించేటట్లుగా పెరిగారు. కుమారపురంలో అందరికంటె అవతారంగారి గురించే ఇప్పుడు మహాఘనంగా చెప్పుకుంటున్నారు. "వెళ్ళి మారినపుడు జ్యోతిలాగు వెలుగుతుంది. 'కలిపటుచ్చే కాలానికి వచ్చిన గొప్పబిడ్డ పుట్టాడు'—లేకపోతే దేశంమీద ఎంతమంది వైద్యులు లేరు! వీరింటముందే జనం విరగబడాలా? ఈ బాపనాయన ఎం. బి. బి. యస్. డాక్టరా! లేకపోతే ఆయుర్వేద భిషగ్వరుడా? ఏదో నాలుగు ఇంగ్లీషు ముక్కలు నేర్చుకొనే వుంటాడు. అంతమాత్రంచేత ఇల్లుకట్టుకున్న వైద్యులను మించిన గిరాకీ యేమిటి?"

"హోమియోపతిలో అద్భుతమైన ఔషధాలున్నాయంటారు. ఆ పంథాలో మందులు అరిగదా లెంపలేసుకొని తెలుసు! వచ్చివచ్చి ఆ మహాలక్ష్మి కొల్లబోయినట్లు వారింట్లోనే గడికెల్ల బడాలా? ఎంత రద్దీ! ఏహాద్దు జూచినా యాభైమందికి తక్కువగాకుండా వచ్చి గాపుకాచుకుని వుంటున్నారు. ఆ ఇంటిముందు అరంచిత్రమోగాని ఎక్కడెక్కడి ఎంత లేనిముండు కుదురని రోగాలు ఆయన్ను చూచేసరికి తకేమని తగ్గిపోతున్నాయట."

"అవతారంగారి హస్తగుణం గొప్పది. ఆయన చేతితో మాత్ర యిస్తే చాలు రోగం మళ్లీ మొగం పడుతుంది. ఏ వైద్యమైతే నేమి. మానింది మందు."

ఇలాగ్గా ఊరూరా వాడవాడలా అవతారంగారి పేరు మార్మోగుతోంది. ఆడా మగా విచక్షణలేకుండా ఆయనను ప్రచారంచేస్తున్నారు. వైద్యుని పేరు నలుమూలల వ్యాపించడానికి నమ్మకమైన రోగికంటె ఉత్తమమైన ప్రచారసాధనం వేరొకటి ఉంటుందా! జిల్లా పెద్దాసుపత్రిలో, కొమ్ములు తిరిగిన ఘన వైద్యుల చేతిలో, విశాఖపట్నం కింగ్ జార్జి హాస్పిటల్లో నయంగాని మొండి రోగాలు; ఆయుర్వేద వైద్యుల అసాధారణ ప్రతిభకు అందని బంకతెగుళ్ళు అవతారంగార్ని చూచేసరికి వాడలిపోతున్నాయి. క్షయాలు కుదిరాయి. ముదిరిన ఉబ్బసాలు మాయమైపోయాయి. ఉబ్బుకాయిలాలు ఒక్క మోతాదుతో ఉడాయించినట్లు నయమవుతున్నాయి. సుఖవ్యాధులతో ఒళ్ళు కుళ్ళిపోయి వచ్చిన రోగులు సంతోషంతో ఇళ్ళకు మళ్లుతున్నారు. అచిర

కాలంలో అమోఘమైన చికిత్సలుచేసి అవతారంగారు ఆనాటి కింకిరుప అర్కొల్లు తీసుకుండా అద్భుత వైద్యుడై కూర్చున్నారు.

వర్షఋతువులో చివరి రోజులు. అప్పుడే శీతగాలి ఒకటి రెండుసార్లు తొంగిచూడ్డానికి ఆరంభమైంది. ఆ వేళ ప్రొద్దుట పది గంటలైవుంది. నిర్ణీత సమయప్రకారం అవతారంగారు ఇంకొక గంట మాత్రమే రోగుల్ని పరీక్షిస్తారు. అయినా ఆయన్ను చూడ వచ్చినవాళ్ళ సంఖ్య సమయానికి మించిన అనుపాతంలో వుంది. ఒకొక్కరే రోగులు లేచి వరుసక్రమంలో వారిని ప్రత్యేకంగా పరీక్షించేందుకు అవతారంగారు ఏర్పాటుచేసిన గదిలోకి వెళ్ళి ఆయన్ను చూచి తమ తమ రుగ్మతలకు ఎటువంటి మందులు వ్రాయించుకొని తిరిగి వస్తున్నారు. హాలులో ఇద్దరు కాంపౌండర్లు వాళ్ళకి మందులు పొట్లాలుగట్టి ఇస్తున్నారు.

"డాక్టరుగారు ఏదో అర్జంటు కేసు చూడ్డానికి పోవలసివుంది. కనుక మీరందరూ ఇప్పటికి వెళ్ళిపోయి మధ్యాహ్నం రండి" అవతారంగారి గదిలోంచి హాల్లోకి ఆజ్ఞ వినవచ్చింది స్పష్టంగా. కొందరు రోగులు లేస్తున్నారు. వారి వరుసలో చివరనున్న ఒక అభాగి అంటున్నాడు. "అయ్యా! మాది పొరుగూరు. చాలా దూరం. కళ్ళకు కాని జబ్బు వచ్చింది. రెండుమాసాలనుంచి చూపు ఆనడంలేదు. ఎందరి చేతనో వైద్యం చేయించుకున్నాను. రోగం ముదిరిపోతోంది గాని తగ్గడంలేదు. బాబుగారు దయుంచి దలిస్తే ఆ తరి కొస్తా తీసుకొని సాయంత్రానికి వెళ్ళిపోతాను ఇంటికి. కళ్ళు విపరీతంగా పోటు పెడుతున్నాయి. కనికరించాలి." అని దీనాతి దీనంగా ప్రార్థిస్తున్నాడు. వాడిస్వరం కొంచెం బిగ్గరగా రావడం వల్ల, అది క్రమంగా అవతారంగారి గదికి పోకడంవల్ల "రమ్మన వోయ్ లోపలికి- ఆ కేసు ఒకటీ చూసే వెళతాను." అన్నారు డాక్టరుగారు. కూడావచ్చినవాళ్ళు అతన్ని లోపలికి తీసుకువెళ్ళారు.

అవతారంగారిగది అంతా నిశ్శబ్దంతో నిండి స్వచ్ఛంగా, శుభ్రంగా వుంది. బయటకూడా రోగులు హాలును ఖాళీ చేసి వెళ్ళిపోవడంతో ప్రశాంతత వ్యాపించింది. వీధిలో చిన్నతుషారం పడుతూ ఈదుగాలి వీస్తోంది అప్పటప్పుడు పాడిగానకులు ఒకటి, రెండు తడుస్తూ అనుప్రతి వరండామీద క్రొత్తగా కప్పగా ఏర్పరచబడ్డ ఆస్బెస్టాస్ రేకులపైబడి టపటపలాడుతూ గాలివచ్చడికి తాళం వేస్తున్నాయి. అవతారంగారు తమ కళ్ళజోడును మరోసారి శుభ్రంగా తుడుచుకొని సుబుగుగా పెరుగుతున్న తమ గడ్డాన్ని సవరించుకొని అగ్గి క్షేత్రాలపై కట్టబడ్డ దళమైన అట్టను పైకి తీస్తూ ఆ అభాగిని లోపలికి తీసుకువచ్చిన ఇద్దర్ని ఉద్దేశించి "మీరు అవతలకు వెళ్ళి హాల్లో వేచివుండండి ఈయన్ను పరీక్షించి పూర్తి అయ్యాక మిమ్మల్ని కేక వేస్తాను." అని వాళ్ళను సాగనంపారు.

రోగి చెయ్యిపట్టుకొని డాక్టరుగారు ప్రక్కగదిలోకి తీసుకు వెళ్ళి బల్లమీద పిల్లికల పరుండబెట్టి తలుపుకి మూసివేచి ట్యూబు లైటువేసి కళ్ళు జాగ్రత్తగా పరీక్ష చేస్తున్నారు. మధ్య మధ్య రోగిపేరు, వయస్సు వృత్తి ఇత్యాదులను తమ నోరాలో నమోదు చేసున్నారు "ఇల్లాపు రామస్వామి... వయస్సు 48... స్థలం... రాజమండ్రి...పురుషుడు...వృత్తి...కమీషను వ్యాపారం..."

"అంటే ఏం చేస్తూంటారు?"

"అపరాలు, పళ్ళదినుసులు కొని లాభానికి ఇతరత్రా అమ్ముతుంటాం."

"మీకు తోటలుకొనే అలవాటుందా?" రోగి తొడుక్కున్న ఉల్లు స్వెటరులోపలి అంచు మల్లగుడ్డమీద ఒకమూల ఎర్రదారంతో స్పష్టంగా నగిషీతో కుట్టబడ్డ 'ఓ' అనే హిందీ అక్షరాన్ని వేల గోటితో తాకుతూ అవతారంగారు అడిగే యీ ప్రశ్నకు రోగి తనకు తెలియకుండానే అదిరిపడ్డాడు.

"ఔనండీ అప్పుడప్పుడు మామిడితోటలు నారింజ, బత్తాయి తోపులు మేం గుత్తకు కొంటూంటాం."

"అ—మీ రెప్పుడైనా ఈపూరికి పిఠాపురానికి పరిహద్దులోనున్న నారింజతోపు కొన్నారా?"

"కొంటే కొనివుండవచ్చు. అది మూడేళ్ళ క్రిందటిమాట"

"ఈ స్వెటరు చాలా బాగున్నదండీ. లేదంటే పదిహేను రూపాయలు ఖరీదుంటుంది. ఎక్కడ తీసుకున్నారు?"

"డాక్టరుగారూ! మీరు రోగుల్ని పరీక్షించే తీరు ఇదేనా? కంటిజబ్బు వాణ్ణి ఒంటి బట్టలు గురించి అడుగుతారేం!"

"అబ్బే-పరీక్ష సాగుతూనేవుంది కేవలం ఆవిషయంమీద నే దృష్టిని కేంద్రీకరిస్తే రోగి లెక్కువ బాధపడతారని ఏదో ఇలాంటి పిల్లరమల్లర విషయాలు ప్రసావిస్తూంటాం. అదీకాక మేము చేసే రోగనిర్ణయ విధానపు తీరే అంత ఫలితాలనుబట్టి గాక కారణాల్నిబట్టి ముందు నడుపుతాం"

"సరే—ఇక కొన్ని బాపతు గాదు. సరిగా మూడేళ్ళ క్రిందట ఒకదుర్మార్గుడు ఘోరాతిఘోరంగా మాకళ్ళయెదుటనే మాతోటలో నారింజ పండు దొంగిలించి పారిపోతూంటే పట్టుకొని వాడికి ప్రాయశ్చిత్తం చేయాలని వాడిస్వెటరు ఊడబుచ్చుకొని ఏదో మహోఘనకార్యం చేసినట్లు నాలో కసే అనుకుంటూ అప్పుడప్పుడు తొడుక్కుంటూ గొప్ప ననుభవిస్తూంటాను"

ఆ మాటలు వింటూ ఈనాడు పూర్తిగా మారిపోయిన కన్ని సంస్కారంపొందిన మానవుడుగా గాక పసుకటేమనుష్యునిలాగ అవతారంగారుండి ఉంటే ఆపాటికి ఆ రుణయినము కాలి చెప్పదెబ్బతో ఆ కంటిరోగి కుడి దవడలోనిపళ్లు ఊడి ఇవతలకు రాలిపడి ఉండేవి. సహోత్సాహంగా తనకు తలిన ఆ ప్రహారాన్ని వైద్యుడు మందహాసంతో స్వీకరించి 'ఓహో - అలాగా - నేరస్థుడు చేసిన తప్పిదానికి ఇల్లాగా విధించిన న్యాయాధిపతి ముద్దాయి చెల్లించిన అపరాధపు సొమ్ముతో పండుగ చేసుకుంటున్నాడన్నమాట." అని మాత్రం అనగలిగారు.

"అనంతా ఎందుకంట! ఇంతకీ మీరు నా రోగానికి మందు ఇచ్చేటట్లా లేనట్లా? ఈ వ్యర్థప్రసంగమంతా ఎందుకూ? రెండు నెల్లనుంచి బొత్తిగా ఆనడంలేదు. రాత్రీ పగలూ ఏకపోట్లు. మనస్సుకు శాంతిలేదు. వేడి నీళ్లు కారుతూంటాయి—నన్ను నిత్యమూ ఇలాగ వేధించి నంపుకు తినకుండా ఈ కళ్ళు రెండూ పోయినా బావుండును..." "పరీక్ష అయిపోయింది లెండి. వినండి.

లంగారు పడకండి. మీ రోగం పూర్తిగా నయమౌతుంది. ఏమీ ఫర్వాలేదు." అని అవతారంగారు ఆయనకు చేయూతనిచ్చి హాల్లోకి తీసుకువస్తూ చల్లగా మెల్లగా ఇలాగన్నారు. "రామస్వామి గారూ- చూడండి. భగవంతుడు ఎవ్వరికీ ఇవ్వని ఒక గొప్ప గుణం మానవుడకు ప్రసాదించాడు. అదే బుద్ధి. దయ. మనం చేసున్న పని మంచిది కాదని ఒక మూలనుంచి మన అంతరాత్మ చెబుతూనే వుంటుంది. కాని మనం వినం. దైవదత్తమైన ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకపోతే అదోషం కేవలం మనదే. మూర్ఖుడైనా సరే, దిన్ని ఆచరణలో పెట్టడానికి అవకాశాలు కల్పించబడుతూం టాయి. అవి అరచేతికి చిక్కినప్పుడు ఆ అపూర్వావకాశం చూస్తూ జారవిడుచుకొన్నప్పుడు వారియందు జాలిపడ్డ మనకు ఇంకేమీ కలగదు. అంతే...."

"డాక్టరు గారూ- మీరు ఆ మాటలు అనుభవంమీద చెబుతున్నట్టుంది. అవి కేవలం నగ్నసత్యాలు. వాటిని వినక నేను తెలుసుకోవాలని కోని తెచ్చుకొన్నాను." అన్నాడు రామస్వామి. ఇద్దరూ హాల్లోకి వచ్చేశారు. అప్పుడే కాంపౌండర్లుకూడా ఇళ్ళకు వెళ్ళిపోయారు. డాక్టరుగారే స్వయంగా మూడుపొట్లాలు అతని చేతిలో వుంచి 'వీటిని మూడురోజులు రాత్రి పడుకోబోయేటప్పుడు వేసుకోండి పదిహేను రోజులలో మీకు చక్కని దృష్టి ప్రసాదించబడుతుంది. కాని ఒక్కటి మర్చిపోవద్దు పది రోజుల పాటు మీ వ్యాధి లక్షణాలు బాగా ఉద్రేకిస్తాయి అయితే మనసులో ఏదో మూలనుంచి మీరు తేరుకొంటున్నట్లు మీకు బోధపడుతుంది. మనం తెలిసి చేసినా తెలియక చేసినా పాపానికి శిక్ష అనుభవించకుండా ఏదో అడ్డదారిన తప్పించుకుపోదామని భ్రమించడం పొరబాటు. దానివల్ల రోగం దాచబడుతుంది గాని పూర్తిగా నయం కాదు—"

డాక్టరుగారి వద్ద శెలవు పుచ్చుకొని ఆరోగిని తీసుకువెడుతూ వెంటనున్నవారిద్దరూ రామస్వామి కండ్లజబ్బును గురించి సూక్ష్మంగా అవతారంగారికి పరిచయం చేశారు. "ఆరుమాసాల క్రితం అతనువచ్చిన తప్పుదారికి, నీతిబాహ్యంగా సంచరించినందుకు అతను ఈ విధంగా శిక్ష ననుభవిస్తున్నాడు. తాను చేసేది తప్పు పని అని అతనికి తెలుసు. ఏమో పొరబడి కొద్దీ కన్ను గానక చెడుపని చేసి అందుకు ఆ కళ్ళే బాధపడుతున్నాయి

## 4

అవతారంగారు తన చిన్న పల్లెని మంగుల పేటలో పొలాల గూరిలో నున్న చలంగారి మకాం చేరుకోనేసరికి మధ్యాహ్నం మూడు గంటలయ్యింది. చలంగారు నూటపాతిక ఎకరాలపై చిలుకు ఏటి క్రింద పల్లం భూమిగల పెద్ద కాపు. తరచు వారింట్లో ఎవరికి కాస్తంత నెప్పిగా వున్నా అవతారంగార్కి కబురు వస్తుంది చలంగారికి ఆయన మీద మంచి గౌరవము, భక్తి వున్నాయి ఈయన కూడా ఆయన మాట తీసెయ్యడం జరగదు. ఇవాళ చలంగారు బావి దగ్గర చెరకు గానుగ మకాంలో వున్నారు. "ప్రొద్దుట మీరు కబురంపగానే వచ్చేసే వాణ్ణి. అయితే ఈ రోజు రోగులు చాలా మంది రావడం, విశేషించి ఒక చిత్రమైన కంటి జబ్బుతో బాధపడుతున్న ఒక అసామీని పరీక్షిస్తూ కొంచెం ఆలస్యంలోకి దిగడంతో కారణంగా త్వరగా రావడం కుదిరింది గాదు. రెండు గంటలకు భోజనం చేసి ఈ వేళకి ఇక్కడకు చేరుకో గలిగాను" అంటూ తాపీగా ఒక రకమైన సంజాయిషీ వంటిది చలంగారికిచ్చుకున్నారు అవతారంగారు.

"ఆఁ—దానికేమిలెండి మీకు కబురుపెట్టాను ఒక ప్రత్యేకం వుంది గనక. మా పెద్దపాలేరుకు సుమారు నెల రోజులనుంచి విచిత్రమైన వ్యాధి కటి సంప్రాప్తించింది. మొదట్లో గొంతున ఏదో పుండు వున్నదనేవాడు. క్రమేపి స్వరపేటిక పూడుకుపోయింది. ఇప్పుడు వాడికి మాటరాదు. అదో కచిత్రమైన లక్షణం నొప్పిలేదు. వాపులేదు. పుండు లేదు. భోజనం సుష్టుగా చేస్తుంటాడు. మరొక విశేషం. ఎప్పుడూ చలిలో బాధపడే వానిలాగ శాలువా కప్పుకొని వుంటాడు. వీడు మాపాలేర్లలో కెల్ల మంచి నిఖార్సైనవాడు. నిజాయితీపరుడు" చలంగారు ఇంకా చెప్పుకు పోతున్నారు.

డాక్టరుగారు అర్థవంతంగా మందహాసం చేశారు. దానికి కొద్ది వ్యాఖ్యానం కూడా చేసుకోవచ్చు. "బాగానేవుంది. ఇది ఒక చక్కని కేసు వైద్యుని మంచితనాన్ని, రోగి తత్వాన్ని ఈ సంఘటన పట్టిచూపుతుంది పదండి వాణ్ని చూసొద్దాం" అవతారంగారు, చలంగారు లేచారు. ఇద్దరు ఊరిగిన్నపు నడిచి వస్తున్నారు. ఎన్నడూ లేనిది ఆయన అదో రకమైన ధోరణిలో ప్రసంగిస్తూండడం చలంగార్ని విపరీతమైన ఆలోచనలో పడవేసింది. "మీ మాట కడ్డు వచ్చాను. ఏమీ అనుకోనంటే ననవి చేస్తాను. మీ దృష్టిలో ఆ పాలేరు మంచివాడు కావచ్చు. యజమానికి తగిన ఉద్ధారుడు మాత్రం కాదు. అట్టివాళ్ళ విషయమై మీవంటి వారు జాగ్రత్తతో మసలడం అవసరం."

"వైద్యమే గాకుండా మీరు జోస్యంకూడా చెప్పగలరా! కాకపోతే మీరు అనేదేమిటి! వాడ్ని చిన్నప్పటినుంచి నేనెరుగుదును." హేళనగా ముడితో అడ్డుకున్నారు చలంగారు.

"కొంచెం శాంతించండి యజమాని చేస్తున్న ప్రతిపనికీ తాళం వెయ్యడం సేవకవృత్తికి తగినపని అని మీరంటారని నేననకోను. యజమాని తప్పు చేస్తున్నపుడు, సూచనామాత్రంగా నైనా సరే సేవకుడు గ్రహించినపుడు స్వామిని కొంచెం దారికి తీసుకురావాలి. అంతేగాని ఆయనతో బాటు తనకూ ఒక వాటా దొరకుతుంది గదా అని 'సై' అంటే అతని విధి నిర్వహణలో లోపం జరిగినట్టు కాదంటారా?"

"అబ్బెబ్బే—అలాంటివాడు కాడే."

"ఉదాహరణకు చెబుతాను మీ గానుగదగ్గర ఒకడు నాలుగు చెరకుగడలు దొంగిలించి మీకు దొరికిపోయాడనుకోండి. మీరు దొంగకు నాలుగు రూపాయలు జుల్మానా విధిస్తారు. ఆ నాలుగూ తాను వసూలుచేసి మీరు రెండు తీసుకొని వాడ్ని విగతావి తీసుకోమంటే, పట్టుకుపోతే, వాడు చేసినది ఖచ్చితమైన పని ఎలా గౌతుంది?"

"ఊ... అదా..." చలంగారు సంభాషణ ముగించేశారు. ఇంతలో వారి పాలేరు ఉంచబడ్డ చావడి దగ్గరకు వచ్చారిద్దరూ. అవతారంగారు వాడ్ని చూశారు. ఇప్పటివరకు తాను, చలంగారు,

చెప్పుకొన్న కథలోని సేవకుడు వాడే—నూటికి నూరుపాళ్ళు వాడే అని వారు చెప్పుకొన్న అవతారంగారి శాలువా వాళ్ళకి నవ్వుతూ చెబుతున్నట్లు నగుల్తోంది. శాలువా కప్పుకొన్న పాలికాపు వణుకు తున్నాడు. పాపం చేసినవాడు భగవంతుని చూడలేక గడగడ వణికే దురవస్థను గురుడు తెస్తున్నాడు. తనకు, ఆ శాలువకు, వాడికీ తక్క అన్యులకు గుహ్యంగా వున్న మూడు సంవత్సరాల క్రిందటి కథ అవతారంగారి కళ్ళల్లో మెదుల్తోంది. ఆయన చలంగారి వైపు తిరిగి భళోక్తిగా "ఏమండీ—ఈ శాలువా 'లాల్—ఇమ్లీ' కంపెనీవాది. లేదంటే ముప్పై రూపాయలకు తక్కువ చెయ్యదు. మీరు దీన్ని బహూకరించారని గాని, వాడు కొనుక్కున్నాడని గాని నే నెలాగ నమ్మగలను?" అన్నారు.

'కొంచెం విలువైనది గాకపోయినా అంతకు దగ్గరదే. అది ఓ బాపతుగా వాడికి దొరికింది వెనక వాళ్ళు ఒక తోట పాడేరు. దానిలో ఒక ఘరానా దొంగ నారింజకాయలు ఎత్తుకుపోతూ దొరికిపోయాడు. ఇలాగ్గారు—ఈ వెనకు తగిన శాస్తి చెయ్యాలని వాడి జుబ్బా ఒకటీ శాలువా ఒకటీ ఊడలాక్కుని విడిచిపెట్టారని, వీళ్ళు పంచుకొన్నారు. ఆ రీత్యా వీడికి ఇది దఖలు పడింది" అవతారంగారు నిష్ప్రమేయమైన చిరునవ్వుతో దీన్ని స్వీకరించి "ఆc. అదే—నేను ఇందాకటినుంచీ చెబుతూంది. భగవంతుడు ఎవ్వరికీ ఇవ్వని ఒక గొప్పగుణం మానవునకు ప్రసాదించాడు. అదే తుష్; దయ. మనం చేస్తున్న పని మంచిది కాదని ఒక మూలనుంచి మన అంతరాత్మ చెబుతూనే వుంటుంది కాని మనం విశాలం దేవదత్తమైన ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకపోతే ఆ దోషం కేవలం మనదే. మూర్ఖుడైనాసరే దీన్ని ఆచరణలో పెట్ట డానికి అవకాశాలు కల్పించబడుతూంటాయి. అవి అరచేతికి చిక్కి నప్పుడు ఆ అపూర్వావకాశాన్ని జారవిడుచుకొన్నప్పుడు వారి యందు మనకు జాలి తప్ప ఇంకేమీ కలగదు. అంతే."

"ఇంతకీ ఈ జబ్బు పేరేమిటి అంటారు?" అవతారంగారి వ్యాఖ్యను విని కూడా అర్థం చేసుకోలేని చలంగారు ప్రశ్నించారు.

"ఏం చెప్పమంటారు—పురాకృత దుష్కృతం. కర్మ—మరి దాని కేం లెండి. జరిగిందేదో జరిగిపోయింది ప్రస్తుతం ఆలోచిద్దాం. ఇప్పుడు రెండు మోతాదులు మందిస్తాను. ఒక వారం రోజులపాటు వ్యాధి ఉద్రేకిస్తుంది. తర్వాత క్రమంగా తగ్గుతుంది. చేజేతులా తప్పు చేసుకొని హాయిగా రోజూ వెళ్ళబుచ్చుకుందామంటే ఎలాగ కుదురుతుంది? వీడు సరిగా మాట్లాడడానికి ఒక నెలరోజులు పడు తుంది. వారానికి మూడు మోతాదుల చొప్పున మందు వాడండి." అని చలంగారితో చెప్పి అవతారంగారు శెలవు తీసుకొంటూంటే పాలేరు అశ్రువుల్ని వెలుబికించే నయనద్వయంతో ఆయన్ను చూచి ఎంతో బాధపడ్డాడు. వాడు తన వైగుణ్యాన్ని గుర్తుపట్టలేకపోయాడు. లేకుంటే ఈ పాటికి ఎప్పుడో ఆ కన్నీళ్ళు ఆయన పాదాల్ని అభిషే కించి వుండేవి. వాని యజమాని తెలుసుకోలేకపోయాడు—వీడసలు ఎంతటి శుద్ధ మూర్ఖుడు!

## 5

కుమారపురంలో అవతారంగారి హోమియోపతీ వైద్యాలయం ముందు ఎన్నడు జరిగివుండని ఒక విచిత్రమైన గొడవ ఆనాడు జరు గుతోంది. ఇద్దరు ముగ్గురు ఘరానా పెద్దమనుష్యులనుండి వెలువడు తున్న నేరారోపణలు నూటిగా డాక్టరుగారిపైనే ప్రయోగించబడు తూండడం చూస్తూన్న రోగులు, చుట్టుపక్కల మూగిన జనం ఎంతో విస్తుపోతున్నారు. ఒక పెద్దమనిషి అవతారంగారి వైపు కోపంగా తన బలమైన చేతిని జాడిస్తూ "పగబట్టినవాళ్ళను చాలా మందిని చూశాంగాని ఈ వృత్తిలో [illegible], నీకు నీవే సాటి. దొంగతిరుగుడు వాదాలు, చల్లచల్లని కల్లబొల్లి కబుర్లు చెబుతూ, కమ్మగా మాట్లాడుతూనే తియ్యని ఉపగింజలంత లేని మాత్రలలో కాలకూట విషం రంగరించి కసితీర్చుకోవడానికి ఎను కొంటావని కలనైనా అనుకోలేక మా వాడి కళ్ళు నీకు చూపించాం. కొరవితో తలగోక్కొన్నట్లు, కోతి పుండును బ్రహ్మరాక్షసి చేసు కొన్నాం. ఎక్కడి మా ఖర్మ! ఏమి నారింజతోట గొడవ! వెనక జుబ్బాకోసమై విషం ప్రయోగించి నిలువునా నిండు ప్రాణం తీయ డానికి సిద్ధపడావా?" ఇంకా ఏమేమో వదరుతున్నాడు. అవ తారంగారు నిశ్చేష్టులై నిల్చున్నారు. హిమవత్పర్వతం మీద వడగండ్లవాన కురుస్తున్నట్లు అసహ్యమైన ఆ నిందలు ఆయనపై పడుతూన్నాయి. ఈ పరిస్థితిని చూచి సహించ లేని అవతారంగారికి సుపరిచితుడైన ఒక మర్యాదస్థుడు ముందుకు దూసుకువచ్చి తూలనాడుతున్న పెద్దను ఆగమని సంజ్ఞచేసి "మీరు కొంచెం తమాయించండి. అవతారంగారికి జవాబు చెప్పడానికైనా అవకాశం ఇవ్వరేం! అసలు ఆయన ఎందుకు అంతగా మోసం చేశారనైనా ఊహించారా?" అని ప్రశ్నిం చాడు. అతిగాడు అవతారంగార్ని వదిలి ఆయనపై విరుచుకు పడుతూ "చేసినదంతా కిమ్మనకుండా కానిచ్చి ఇక కేమి సమాధానం చెబుతా డండీ. సరిగ్గా దినాలు తోస్తుంది ఈయనకు రోగిని చూపించి మాత్ర వేసినప్పుడే అదొకరకమైన వింతధోరణి ప్రారంభించాడు ఈయన. అసలు కథ మా వాడు ఇంటికి వెళ్ళిన తర్వాత వివరంగా చెప్పినప్పుడు గాని మాకూ తెలియలేదు. పాతపగను కడుపులో దాచుకొని వాడి ఎండెల్లో ఈయన నిద్రపోతున్నాడని కానుకోలేక పోయాడు. కాకపోయినా వాడు చేసిన తప్పుకు పనికి కళ్ళ జబ్బు గూడా అలాగే దాపురించింది. నిజంగా వాడే కేవలం కర్మకారణమన్న అనుకుంటే ఈయన దాంట్లో పడేవాడు గాదు. అబ్బో—వాడూ అఖండుడు. దయాంతకుడు. కాలం కర్మ కూడివచ్చింది. మందు కొంచెం ఉద్రేకం చేస్తుందంటే మేమూ ఫర్వాలేదు అనుకొన్నాం. కాని ఇంత కొంప మునుగుతుందని అనుకొన్నాం గాదు. ఇప్పుడేమను కుని ఏం ప్రయోజనం! ఎవర్ని తిడితే ఏం లాభం! ఆ పోయే ప్రాణం నిలబడుతుందా! ఇప్పుడు వాడికి వళ్ళు ఉబ్బిపోయింది. కళ్ళలో పోట్లు ఎక్కువై పోయాయి. మనిషి కదల్లేకపోతున్నాడు. ఏక దురద. దానికితోడు ఈ ఉదయంనుంచి విరేచనాలు మొదలు, ఇంక వాడు పడే బాధ వర్ణించలేం. ఎక్కడికైనా తీసుకుపోదామా అంటే, మాకు కొళ్ళ్యూష్టం లేదు." అతిగాడు ఇంకా పరిపరివిధాల ఇల్లాపు రామస్వామి గురవస్థను చెప్పుకుపోతున్నాడు. అవతారం కళ్ళు కాంతితో తళతళ మెరిశాయి. అది శుభ్రమైన, నిర్మలమైన, దివ్యమైన తేజస్సు అని ఒక్క సహృదయులకు మాత్రమే అవగతం కాగలదు. తక్కినవాళ్ళు ఆయన మందహాసాన్ని అపార్థమే చేసు కుంటారు.

ఈ దఫా అవతారంగారిని ఆగుకోవాలని వచ్చిన పెద్ద, పాలుగూరి అసామీ ఇద్దరూ ఏకమైనట్లు ఒకే గొంతులో

"ఇప్పుడేం చెయ్యమంటారు మరి? ఏదో దారి మీరే చెప్పండి" అన్నారు అవతారంగారు ఎంతో వింతో నే సమాధానం ఇస్తున్నారు. "హోమియో సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టడానికి ప్రాణాలను సహితం అర్పించడానికి వెనుకాడని తత్వవేత్తల అడుగుజాడల్లో నడుదామని ప్రయత్నిస్తున్నాను. మీ రేమనుకున్నా నా నిశ్చయం ఒకటే. మీరు చెప్పినట్లు రోగం తప్పకుండా నయమైపోతుందని ధైర్యంగా వక్కాణించడానికి శుభసూచనలు. బాగుపడడంగూడా అతిత్వరలో నే జరుగుతుంది. బహుశా మీరు ఇంటికి చేరుకోగానే నా మాటలలోని యదార్థం అనుభవంద్వారా గుర్తించగలుగుతారు. ఇంతకుమించి నేనేమీ చెప్పను" మరి కొన్నిపటికి ఆసుపత్రిలో క్రమక్రమంగా నిశ్శబ్దం వ్యాపించడం ప్రారంభించింది తనవుకు వచ్చిన పొరుగూరి పెద్దలు వేడిగా గొణుక్కుంటూ వెళ్ళిపోయారు ఇతరులు తనను గురించి ఏమనుకొంటున్నారు? అనే విషయాన్నైనా పట్టించుకోకుండా స్థితప్రజ్ఞునికిమల్లె అవతారంగారు మామూలు పనిలోకి వెళ్ళిపోయారు.

ఆ వేళ సాయంకాలం మరొక విపరీతమైన సంఘటన సంభవించింది అదీ అంతవరకు అనూహ్యమైనదే మరొకసారి అవతారంగారికి మహాత్వపూర్ణమైన మందహాసాన్ని పుట్టించింది. చలంగారి నుంచి ప్రత్యే నౌకరుద్వారా అవతారంగారికి ఒక లేఖ పంపబడడమే ఆ వైపరీత్యం

"శ్రీ అవతారంగారికి...వినయపూర్వక నమస్కారోపరి... నేను తమకిలాగ లేఖ వ్రాస్తున్నానని మీరేమనుకొన్నా నేను బాధపడను. కారణం మీరు చేసినపని. ఇందు కేవలం మీరు మీ ప్రతీకారేచ్ఛనే కనబర్చుకొన్నారు గాని తత్ఫలితంగా నా మానమర్యాదల భవిష్యత్తు ఎలాగుటుందనైనా యోచించలేదు. నేను ఇప్పటివరకు మీలో అంతా మంచినే చూచాను. మహాశయా, మీరు సిద్ధులే కావచ్చు. కాని నా కారణంగా మీరు వాణ్ణి చూడానికి రప్పించబడారన్నది మీ రింతమాత్రం లక్ష్యపెటలేదు మీపగ మీరు తీర్చుకొన్నారు నాకు అతిశుభ్రమే మీకూ నానికీ మధ్య మూడేళ్ళ క్రిందట జరిగిన స్పర్థవిషయమైనా చూచాయగానైనా తెలిసవుంటే మీకు వాడ్ని చూపించుంటేవాడ్నిగాదు. చేయిజారవిడుచుకొని నేనూ వాడూ ఇప్పుడు విచారిస్తున్నాం. వాడు మరణశయ్యపై వున్నాడు. పోయిన గొంతుమాట తేవున లేదు. వాడి వొళ్ళంతా పుండ్లుపట్ట రసకారుతూ భరింపరాని దుర్వాసనతో వాడు బాధపడుతూ వాంతులు చేసుకొంటూంటే ఏం చూడలేకపోతున్నాం జరిగిందేదో జరిగిపోయింది. ఇప్పుడు మేం చేయదగిందేమైన వుంటే ఈ జవాను ద్వారా వర్తమానం చేయండి. లేకపోతే మాదారి మేమే చూసుకుంటాం...

భవదీయుడు చలం"—

ఉత్తరం చదువుతూ అవతారంగారు మరొకసారి నవ్వుకుంటూ ఆ పాలేరుతో "నాయనా! నీవు త్వరగా వెళ్ళు అతనికేమీ భయం లేదు దేవుడు తన పాలేరును కరుణించాడని చలంగారితో చెప్పు." అన్నారు. అతడు ఆయనకు నమస్కరించి వెళ్ళిపోయాడు.

ఇది జరిగి వారంరోజులు దాటుతుంది. ఆనాడు అవతారంగారు కొన్ని కేసులు చూడ్డానికి పొరుగూరువెళ్ళి ఇంటికి రావడం చాలా ఆలస్యమయ్యింది ఇంట్లో గూడా ఆసమయంలో ఎవరు లేనట్లు, ఉన్నా అలికిడి ఎంతమాత్రము కానట్లు నిశ్శబ్దం తాండవిస్తుంది. చరచరా ఆయన లోనికి అడుగుపెట్టే కొద్దీ దిగవిడుస్తూ హాల్లో వున్న రెండు అందమైన పెద పండ్లతట్టలను చూస్తూ అత్యంతానంద పరవశులై సంతోషం పట్టలేక "లోపల ఎవరూ? ... మాట్లాడరేం? ఈ పండ్లు ఎవరు తీసుకొచ్చారు?" శూన్యానికే వింతగా ప్రశ్నించారు. వంటింటిలో నుంచి డాక్టరుగారి శ్రీమతి కిలకల నవ్వుతూ ముందుకొచ్చి "చూడండి! ఈ నారింజ పండ్లు ఎంత బాగున్నాయో! చూస్తూంటే నే నోరూరుతున్నాయి. ఇంక తింటే ఎలా వుంటుందో. చేతికి నిండుగా చెంబెడే కాదు దానికి తగ బరువు. పిండితే ముంతెడు రసముంటుంది.' అని ఇంకా ఆలేత యిల్లాలు నారింజపండ్ల సొగసు పొగడుతూంటే పకపక నవ్వుతూ అవతారంగారు శ్రీమతికి ఊతనిచ్చారు "ఔనౌను తల్లీపిల్లా కలిసి వచ్చినపుడు తగని ఆనందం కలుగుతుంది. అవి రాదలచినప్పుడు, రానిచ్చినప్పుడు వస్తాయిగాని మనం ఎత్తుకొద్దామంటే వీలౌతుందా?"

"ఇది శ్రీవారి ఘనవైద్యానికి సమర్పిత సత్కారాలు. ఒకరికి కళ్ళు ఇచ్చారట! మరొకరికి కంఠం ప్రసాదించారట! వేరొక గంపెడు పళ్ళూ పంపించారు. పాపం! వారిమనుష్యులిప్పటివరకు తమకై నిరీక్షించి వెళ్ళిపోయారు. మరొక శుభదినాన ఆరోగ్యులైన వారు తమను ప్రత్యక్షంగా దర్శించుకొని ఇతోధికంగా తమకు పారితోషికం సమర్పించుకొని తమపాదాలపై వారి క్షమార్పణ చెప్పుకొంటామని మరీ మరీ తమతో మనవిచెయ్యమని విన్నవించుకొన్నారట."

"ఏమిటీ ధోరణి? వాళ్ళతరపున నీవు నాకు భట్టుమూర్తిగా తయారౌతున్నావు."

"అబ్బే వాళ్ళు పడిపడి దణ్ణాలుపెట్టి చెప్పినదాన్ని ఆకాడికి నేను కుదించగలిగాను అంతే."

భార్యాభర్తలిద్దరూ నవ్వుకొని లోపలికి వెళ్ళారు. ఆమె ఆయనకు భోజనం వడ్డించడానికి సిద్ధపడుతోంది— ఈలోగా అవతారంగారు ఆ గంపలను ఒక్కొక్కటే ఎత్తలేక ఎత్తి తన పడకగదిలోకి తీసుకువెళ్ళి ఒకమూలను ఆ పళ్ళు గుమ్మరించారు రెండుగంపలనుంచీ రెండువస్తువులు చక్కని శుభ్రమైన కాగితంలో పొట్లంకట్టబడి వుంచబడినవి అవతారంగారిని విపరీతమైన ఆశ్చర్యంలో ముంచితేల్చడానికి తాపత్రయపడి విఫలమైపోయినట్లు విడిపోయాయి ఒకే ఒక సమయంలో, ఒకే ఒక స్థలంలో, ఒకే ఒక తావునుంచివచ్చి విడిపడిన—అవతారంగారి అతిప్రియమైన వస్తువులు ఆయన స్పెటగు కాలవ—తిరిగి ఒకే సమయంలో వివిధ స్థలాలనుంచి తమ తమ గూళ్ళు చేరుకొన్నాయి ఒకే కొండమీద కురిసిన వర్షధారలు రెండుపాయలుగా ఏర్పడి మహారణ్య మధ్యంలో విశాలమైన దూరాన్ని అధిగమించి, తుదకు ఒకే ఒక సుముహూర్తాన సముద్రంలో కలిసిపోతుంటాయి. ఆ రెండింటి ఇస్త్రీమడతల కమ్మదనం వాసనచూస్తూంటే ఆయనకడుపు నిండిపోయినట్లైంది. మూడేళ్ళ బానిసత్వం వెలిగించి తమయజమాని సుకృతం కారణంగా తిరిగి స్వేచ్ఛనుపొందిన ఆ రెండు స్వరూపాలు యథాతథంగా తమ మామూలు పెట్టెలో ఇరుక్కొని తృప్తిపొందాయి.

అవతారంగారు పీటమీద కూర్చున్నారు. అన్నం తినడం మొదలుపెట్టారు. అయితే ఆ భోజనప్రతీరు ఆయన భార్యకు ఎంతో ఆశ్చర్యం కలిగించింది. "నవు గావురుమంటూ కడుపేను ఆకలితో కాలుపెట్టారు లోపల. మరి కంచెడు అన్నం వడ్డిస్తేనే, ఒకముద్దకూడా దిగదేం?" అన్న ఆమెకు అవతారంగారి ప్రత్యుత్తరం "నారింజపండ్లు చూస్తూంటే, అవి మన యింటికివచ్చిన తీరు తలంచుకొంటూంటే ఎంత సంతోషం కలుగుతోందో! నిజంగా చెబుతున్నాను. నాకు ఇపుడు మృష్టాన్నంగా కడుపునిండా భోజనం చేసినంత తృప్తిగా వుంది. ఇంక నాకేమీ అక్కర్లేదు" అని జవాబిచ్చి పీటమీదనుంచి లేచి చెయ్యి కడుక్కొన్నారు "ఔను—మీకనన్న మాటేమిటి! నాకూ అలాగే అనిపించింది. ఆ పళ్ళు నిజంగా అలాగే ఉన్నాయి." అని శ్రీమతి మళ్ళీ తన ఆనందాన్ని వ్యక్తంచేసింది.